

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 327 | పేజీలు - 08 | వెల - 05/- | మంగళవారం 24-11-2026

రాబోయే రోజుల్లో డేటా ఆధారిత నిర్ణయాలే


కీలకం అవుతాయి

డేటా ఆధారిత నిర్ణయాలతోనే పాలనలో మెరుగైన ఫలితాలు అని వెల్లడి

- అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్టీజీఎస్ సమీక్ష
- వైద్యం వ్యవసాయ రంగాల్లో ఏఐ వినియోగానికి సీఎం ఆదేశం
- ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం ఉండకూడదని స్పష్టీకరణ
- ఉద్యోగుల పనితీరు పెంపునకు ప్రత్యేక శిక్షణ

వైద్యారోగ్యం నుంచి వ్యవసాయం వరకు అన్ని కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకుని పాలనలో మెరుగైన ఫలితాలు సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అమరావతిలో రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్)పై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ స్టాక్ సాయంతో ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడంతో పాటు, ఆయా శాఖల పనితీరును, ప్రభుత్వ ఆదాయాలను మెరుగుపర్చాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పాలనా విభాగాల్లో రెవెన్యూ, లీగల్ ఏఐ స్టాక్ ద్వారా వివిధ అంశాలను విశ్లేషించి, అత్యుత్తమ ఫలితాలు రాబట్టేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం వివరించారు. రాబోయే రోజుల్లో డేటా ఆధారిత నిర్ణయాలు (డేటా డ్రివెన్ డెసిషన్ మేకింగ్) అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంటాయని స్పష్టం చేశారు.

మిగతా 2లో



గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై

రేవంత్ సమీక్ష

ఎయిర్ షో, క్లైమేట్ కాంక్లేవ్, ఎడ్యుకేషన్ ఎక్స్‌పోల నిర్వహణ

డిసెంబర్ 7 నుంచి 9 వరకు గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ

భారత్ ఫ్యూచర్ సిటీలోని స్కిల్స్ వర్సిటీలో ఏర్పాట్లు

80 వేల చదరపు మీటర్లలో భారీ మల్టీ సెక్టార్ ఎక్స్‌పో

వెయ్యికి పైగా దేశ విదేశీ సంస్థల ప్రతినిధుల రాక

రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులను భారీగా ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026'ను నిర్వహించనుంది. 'భారత్ ఫ్యూచర్ సిటీ'లోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో డిసెంబర్ 7 నుంచి 9 వరకు మూడు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. సుమారు 80 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో అతిపెద్ద బహుళ రంగాల ఎక్స్‌పోగా దీనిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మెగా ఈవెంట్ ఏర్పాట్ల పురోగతిపై ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి

మిగతాది 2లో




కృష్ణా జలాల కేటాయింపుల వివాదం

- అసంపూర్ణంగా ముగిసిన కేఆర్ఎంబీ భేటీ
- 19 టీఎంసీలు కోరిన ఏపీ
- కృష్ణా డెల్టాకు నీరివ్వడం సాధ్యం కాదన్న తెలంగాణ
- డెల్టా అవసరాల కోసం పట్టుబట్టిన ఏపీ అధికారులు



హైదరాబాద్‌లోని జలసౌధ వేదికగా సోమవారం జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) త్రిసభ్య కమిటీ సమావేశం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే ముగిసింది. నాగార్జునసాగర్ నుంచి నీటి కేటాయింపులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో చర్చలు కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో నీటి పంపకాల అంశాన్ని పూర్తిస్థాయి బోర్డు సమావేశంలో చర్చించి నిర్ణయించాలని అధికారులు నిర్ణయించారు.



విశాఖ మేయర్ ముక్కా శ్రావణిని పరామర్శించిన మంత్రి

- మేయర్ తండ్రి ముత్యాలనాయుడు ఇటీవల మృతి
- ఆయన చిత్రపటానికి నివాళులు
- పార్టీకి ముత్యాలనాయుడు సేవలను గుర్తుచేసుకున్న లోకేశ్
- లోకేశ్ వెంట పలువురు టీడీపీ నేతలు

విశాఖపట్నం నగర మేయర్ ముక్కా శ్రావణిని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం పరామర్శించారు. శ్రావణి తండ్రి, టీడీపీ సీనియర్ నేత ముక్కా ముత్యాలనాయుడు శుక్రవారం కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, విశాఖలోని ఆమె నివాసానికి వెళ్లిన లోకేశ్.. మేయర్ శ్రావణిని, ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు.

విజయవాడ మేయర్‌గా

ప్రమాణ స్వీకారం

చేసిన వంగవీటి రాధాకృష్ణ

- మొత్తం 86 స్థానాల్లో 76 డివిజన్లు గెలుచుకుని సత్తా చాటిన ఎన్డీయే కూటమి
- మేయర్ రాధాకృష్ణ, కార్పొరేటర్లతో ప్రమాణం చేయించిన కలెక్టర్ లక్ష్మీశా
- ఎన్నికల్లో 8 డివిజన్లకే పరిమితమైన వైసీపీ



విజయవాడ నగర పాలక సంస్థ (వీఎంసీ) మేయర్‌గా జనసేన పార్టీ నేత వంగవీటి రాధాకృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల అధికారి హోదాలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశా.. నూతన మేయర్‌గా వంగవీటి రాధాకృష్ణతో ప్రమాణం చేయించారు. మేయర్ ప్రమాణ స్వీకారం పూర్తయిన తర్వాత, నగరంలోని 86 డివిజన్ల నుంచి కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లతో కలెక్టర్ వరుసగా ప్రమాణం చేయించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయవాడ నగర పాలక సంస్థపై ఎన్డీయే కూటమి పూర్తి ఆధిపత్యం సాధించినన సంగతి తెలిసిందే. మొత్తం 86 డివిజన్లలో కూటమి ఏకంగా 76 స్థానాలను కైవసం చేసుకుంది. ఇందులో టీడీపీ 53 డివిజన్లు, జనసేన పార్టీ 19 డివిజన్లు, బీజేపీ 4 డివిజన్లలో విజయం సాధించాయి.

మిగతాది 2లో

కేటీఆర్ ఊహా ప్రపంచంలో బతుకుతున్నారు

- బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఇక కలేనన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- కేటీఆర్ వాస్తవాలు వదిలేసి సోషల్ మీడియా లోకంలోనే ఉంటున్నారని వ్యాఖ్య
- తమ గత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తోందన్న విమర్శ

తెలంగాణలో ప్రజలకు సంక్షేమం అందిస్తూ, రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడుతుంటే బీఆర్ఎస్ నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్‌కు అధికారం అనేది ఇక కలేనని ఆయన వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో మండిపడుతూ... "కేటీఆర్ ఊహా ప్రపంచంలో బతుకుతున్నారు, సోషల్ మీడియా లోకంలోనే ఉంటున్నారు" అని విమర్శించారు.



నేపాల్ ప్రధానికి మోదీ ప్రత్యేక

కానుకలు

భారత్‌లో నేపాల్ ప్రధాని బాలేంద్ర షా అధికారిక పర్యటన

నేపాల్ పీఎంకు కాశీ పవిత్ర గంగాజలం బహూకరించిన మోదీ

గుజరాత్ సదేలీ బాక్స్‌లో బనారసి బ్రోకేడ్ శాలువా కూడా ప్రదానం



ఏపీ కేబినెట్ సమావేశం నవంబర్

27కి వాయిదా..

హైబ్రిడ్ విధానంలో నిర్వహించనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

- నవంబర్ 26న జరగాల్సిన ఏపీ కేబినెట్ సమావేశం 27వ తేదీకి వాయిదా
- 23 పట్టణ స్థానిక సంస్థల పోలింగ్ ఉన్నందున తేదీ మార్పు చేస్తూ నిర్ణయం
- కేబినెట్ నోట్ విడుదల చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్



ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 26న జరగాల్సిన ఈ భేటీని నవంబర్ 27వ తేదీకి రీషెడ్యూల్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

మిగతాది 2లో

ఏపీలో మూడో విడత పంచాయతీ పోరు..

భారీగా నామినేషన్లు

ఏపీలో మూడో విడత పంచాయతీ ఎన్నికలకు భారీగా నామినేషన్లు

- రెండు రోజుల్లోనే 16,505 సర్పంచ్ నామినేషన్లు దాఖలు
- మొదటి విడత ఎన్నికల్లో 758 మంది సర్పంచ్‌లు ఏకగ్రీవం
- డిసెంబర్ 2న జరగనున్న మూడో విడత పోలింగ్



ఏపీలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ జోరుగా సాగుతోంది. మూడో విడత ఎన్నికల కోసం నామినేషన్ల పర్వం ఊపందుకుంది. తొలి రెండు రోజుల్లోనే సర్పంచ్ పదవుల కోసం ఏకంగా 16,505 నామినేషన్లు దాఖలయ్యాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం 46 రెవెన్యూ డివిజన్లు, 214 మండలాల పరిధిలోని 4,244 గ్రామ పంచాయతీలకు మూడో విడతలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

మిగతాది 2లో

గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సీఎం సమీక్ష..

డిసెంబర్ 7 నుంచి 9 వరకు మూడు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. సుమారు 80 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో అతిపెద్ద బహుళ రంగాల ఎక్స్‌పోగా దీనిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మెగా ఈవెంట్ ఏర్పాట్ల పురోగతిపై ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

సమ్మిట్ ప్రాంగణంలో వేదికలు, వివిధ సెక్టార్ల హాల్స్ నిర్మాణం, అంతర్జాతీయ ప్రతినిధుల ఆహ్వానాలు, కార్యక్రమాల నిర్వహణపై అధికారులకు సీఎం పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రక్షా ఎక్స్‌పో, ఇండియా జాయ్, స్టార్టప్ పెవిలియన్, ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్ ఎక్స్‌పో, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రదర్శన, తెలంగాణ పెవిలియన్, ఎడ్యుకేషన్ ఎక్స్‌పో, క్లైమేట్ కాంక్లేవ్‌లను సమర్థంగా నిర్వహించాలని సూచించారు.

దాదాపు వెయ్యికి పైగా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ ద్వారా ప్రవేశం కల్పించాలని తెలిపారు. అలాగే విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ప్రతినిధులతో ఎంతో మర్యాదగా వ్యవహరించేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని స్పష్టం చేశారు.

ఈ అంతర్జాతీయ సదస్సులో తెలంగాణ చరిత్ర, సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. కాకతీయుల శిల్పకళ, సమ్మక్క సారలమ్మ ఆలయ తోరణాల నమూనాలు, సోమశిల ఆలయం, నిర్మల్ పెయింటింగ్స్, భౌగోళిక గుర్తింపు (జీఐ) పొందిన ఉత్పత్తులు, చేనేత కళా వైభవాన్ని ప్రతిబింబించేలా స్టాళ్లను తీర్చిదిద్దాలని చెప్పారు. రాష్ట్ర ప్రగతితో పాటు భవిష్యత్ ప్రాజెక్టు అయిన 'గాంధీ సరోవర్' ప్రణాళికలను కూడా ఇక్కడ ప్రదర్శించనున్నారు.

డిసెంబర్ 7న ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే సందర్భంగా రక్షా ఎక్స్‌పోలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలతో పాటు ఎయిర్ షో నిర్వహించనున్నారు. ఈ వైమానిక ప్రదర్శనను వీక్షించేందుకు ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు.

మరోవైపు క్లైమేట్ కాంక్లేవ్‌లో సద్గురు జగ్గీ వాసుదేవ్, ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు, అంతర్జాతీయ స్థాయి నిపుణులు ప్రసంగించనున్నారు. గ్రీన్ ఎకానమీపై రౌండ్ టేబుల్ సమావేశంతో పాటు ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు, స్టార్టప్‌లు ఇందులో భాగస్వామ్యం కానున్నాయి. ఎడ్యుకేషన్ కాంక్లేవ్‌లో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంతో పాటు యూకే, యూరోపియన్ పెవిలియన్లను ఏర్పాటు చేస్తున్నారు. స్థానికంగా ఉన్న ఐఎస్‌బీ, ఐఐటీ హైదరాబాద్, నల్సార్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రతినిధులు విదేశీ నిపుణులతో చర్చలు జరపనున్నారు.

డిసెంబర్ 7న 'స్కూల్స్ ఆఫ్ ది ఫ్యూచర్', 8న 'విద్యాసంస్థల్లో సంస్కరణలు' అనే అంశాలపై జరిగే ప్రత్యేక చర్చల్లో ముఖ్యమంత్రి స్వయంగా పాల్గొంటారు. మీడియా, గేమింగ్ రంగానికి చెందిన 'ఇండియా జాయ్ 2026' వేదికపై అడోబ్, సోనీ, ఉబిసాఫ్ట్ వంటి సుమారు 150 ఏవీజీసీ కంపెనీలు తమ ప్రదర్శనలను ఇవ్వనున్నాయి.

ముఖ్యమైన అంతర్జాతీయ ప్రతినిధులతో పాటు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా ఈ సమ్మిట్‌కు ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆహ్వానాల ప్రక్రియ బాధ్యతలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు అప్పగించారు. ఈ సమీక్షా సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కృష్ణా జలాల కేటాయింపుల వివాదం

ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ అవసరాల నిమిత్తం 19 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరగా, తెలంగాణ ప్రభుత్వం వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరు వరకు తమకు 21 టీఎంసీలు అవసరమని ప్రతిపాదించింది. ఇరు రాష్ట్రాలు తమ అవసరాల మేరకు నీటి విడుదలకు పట్టుబట్టడంతో బోర్డు ఎలాంటి నిర్ణయాన్ని ఖరారు చేయలేకపోయింది. ఇదే సమయంలో తెలంగాణ అధికారులు పల్నాడు వాటర్ గ్రిడ్ అంశాన్ని లేవనెత్తగా, ఆ పనులను గ్రామీణ నీటి సరఫరా శాఖ పర్యవేక్షిస్తోందని, తమ వద్ద ఆ వివరాలు లేవని ఏపీ జలవనరుల శాఖ అధికారులు స్పష్టం చేశారు. సమావేశం అనంతరం తెలంగాణ ఇంజినీర్-ఇన్-చీఫ్ రమేశ్‌బాబు మీడియాతో మాట్లాడుతూ...

ప్రస్తుతం నాగార్జునసాగర్‌లో కేవలం 45 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని తెలిపారు. వచ్చే ఏడాది జూలై వరకు ఈ నీటిని ఎంతో పొదుపుగా వాడుకోవాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఇందులో హైదరాబాద్ నగర తాగునీటి అవసరాల కోసమే జూలై వరకు కనీసం 15 టీఎంసీలు తప్పనిసరిగా అవసరమవుతాయని, మరో 5 టీఎంసీల వరకు ఆవిరయ్యే అవకాశం ఉందని వివరించారు. ఈ క్రమంలో సాగర్ నీటిని కేవలం తాగునీటి అవసరాలు, కుడి, ఎడమ కాల్వల పరిధిలోని అవసరాలకే వినియోగించాలని తాము స్పష్టం చేశామన్నారు. కృష్ణా డెల్టాకు నాగార్జునసాగర్ నుంచి చుక్క నీరు కూడా ఇచ్చే పరిస్థితి లేదని తేల్చిచెప్పినట్లు వెల్లడించారు. హైదరాబాద్ తాగునీటి కోటా పోను మిగిలిన 25 టీఎంసీల వినియోగంపై మాత్రమే చర్చించాలని బోర్డుకు సూచించామన్నారు. ఏపీకి ఇప్పటికే పులిచింతలలో 42 టీఎంసీల నీరు ఉందని, పట్టిసీమ ద్వారా కూడా డెల్టాకు నీరు చేరుతోందని గుర్తుచేశారు. మరోవైపు ఏపీ ఇంజినీర్-ఇన్-చీఫ్ నరసింహమూర్తి మాట్లాడుతూ...

కృష్ణా డెల్టా అవసరాల కోసం నీటిని విడుదల చేయాల్సిందేనని తాము బోర్డు వద్ద గట్టిగా పట్టుబట్టామని తెలిపారు. డెల్టా తాగు, సాగునీటి అవసరాలపై 10 రోజుల క్రితమే కేఆర్ఎంబీకి అధికారికంగా లేఖలు కూడా రాసినట్లు పేర్కొన్నారు. ఇక పల్నాడు వాటర్ గ్రిడ్ అంశంపై ఈ భేటీలో ఎలాంటి చర్చ జరగలేదని ఆయన స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రాల మధ్య సయోధ్య కుదరకపోవడంతో, త్వరలోనే నిర్వహించనున్న కేఆర్ఎంబీ పూర్తిస్థాయి బోర్డు సమావేశంలోనే కృష్ణా జలాల తాజా కేటాయింపులపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

రాబోయే రోజుల్లో డేటా ఆధారిత నిర్ణయాలే కీలకం అవుతాయి:

స్పష్టం చేశారు. ప్రభుత్వ సమర్థ పనితీరుకు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే నిదర్శనమని గుర్తుచేశారు. ప్రభుత్వ శాఖలు ప్రజలకు అందించే వివిధ పౌర సేవలను మరింత సమర్థవంతంగా, వేగంగా చేరవేయడానికి తగిన కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సంతృప్తికరమైన సానుకూల అభిప్రాయం ఏర్పడినప్పుడే



సుపరిపాలన సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ ద్వారా ప్రజల నుంచి అందే అర్జీలు, ఫిర్యాదులను ఏమాత్రం జాప్యం లేకుండా వేగంగా పరిష్కరించాలని సీఎం అధికారులకు తేల్చిచెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార ప్రక్రియలో పర్యవేక్షణ లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దుకోవాలని, ప్రతి శాఖ కూడా తన పనితీరును నిరంతరం సమీక్షించుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, మైనారిటీ సంక్షేమ, ఆర్థిక, పురపాలక, ఇంధన శాఖల ఉన్నతాధికారులు మరియు ఆర్టీజీఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పిఠాపురం జనసేనలో అసమ్మతి:

వైస్ చైర్మన్ పదవిపై రచ్చ, ఎంపీ పీఏపై దాడికి యత్నం!

- పిఠాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంపికపై వివాదం
- బొజ్జా వెంకటేశ్వరరావు అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు
- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పీఏపై దాడికి యత్నం
- మున్సిపల్ కార్యాలయం వద్ద భారీగా పోలీసుల మోహరింపు

పిఠాపురం నియోజకవర్గంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియ సందర్భంగా అభ్యర్థి ఎంపిక వ్యవహారం జనసేన కౌన్సిలర్లలో తీవ్ర అసమ్మతికి దారితీసింది. పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పలువురు కౌన్సిలర్లు రోడ్డెక్కడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పిఠాపురం మున్సిపల్ వైస్ ఛైర్మన్ అభ్యర్థిగా బొజ్జా వెంకటేశ్వరరావు పేరును జనసేన పార్టీ ఖరారు చేసింది. అయితే ఈ నిర్ణయాన్ని స్థానిక జనసేన కౌన్సిలర్లు కొందరు తీవ్రంగా తప్పుబడుతున్నారు. గతంలో వైసీపీలో ఉన్న బొజ్జా వెంకటేశ్వరరావు ఎన్నికల సమయంలో పవన్ కల్యాణ్‌కు వ్యతిరేకంగా పనిచేశారని వారు ఆరోపిస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి నిలబడి పనిచేస్తున్న సీనియర్ కౌన్సిలర్ సంధ్యకు ఈ పదవి ఏర్పడింది. పరిస్థితి చేయిదాటిపోకుండా ఉండేందుకు పోలీసులు వెంటనే రంగప్రవేశం చేసి మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లో భారీగా



కేటాయించాలని వారు పట్టుబడుతున్నారు. అభ్యర్థి ఎంపిక విషయంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌పై కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఎంపీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసనకు దిగారు. ఈ నిరసనల క్రమంలో ఎంపీ పీఏ చక్రిపై కొందరు దాడికి యత్నించడంతో ఉద్రిక్త వాతావరణం బలగాలను మోహరించారు. పిఠాపురం మున్సిపాలిటీలో మొత్తం 36 మంది కౌన్సిలర్లు ఉన్నారు. ఇందులో కూటమి బలం 25 కాగా, ఒక్క జనసేన పార్టీకే 18 మంది కౌన్సిలర్ల సంఖ్యాబలం ఉంది. స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ, అంతర్గత విభేదాలు ఈ స్థాయిలో బహిర్గతం కావడం పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.

ఏపీలో మూడో విడత పంచాయతీ పోరు.. భారీగా నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

నామినేషన్లు దాఖలయ్యాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం 46 రెవెన్యూ డివిజన్లు, 214 మండలాల పరిధిలోని 4,244 గ్రామ పంచాయతీలకు మూడో విడతలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. నామినేషన్ల ప్రక్రియలో భాగంగా ఈ నెల 21న 4,929 నామినేషన్లు రాగా, రెండో రోజైన నిన్న ఆ సంఖ్య ఒక్కసారిగా పెరిగి 11,576కు చేరింది. నామినేషన్ల దాఖలుకు ఇవాళ్టితో గడువు ముగియనుంది. మూడో విడత పోలింగ్‌ను డిసెంబర్ 2న నిర్వహించనున్నారు. మరోవైపు, రాష్ట్రంలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఈ నెల 26న జరగనుంది. మొత్తం 42 రెవెన్యూ డివిజన్లలోని 201 మండలాల్లో 3,949 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ ఇవ్వగా, అందులో 758 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,191 సర్పంచ్, 25,061 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనుండగా, మొత్తం 62,730 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.

కేటీఆర్ ఊహా ప్రపంచంలో బతుకుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

గత బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ వ్యవస్థలను దెబ్బతీశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాటన్నింటినీ సరిదిద్దుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను నేరుగా చేరవేస్తుంటే ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. గతంలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలోనే బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపై వస్తున్న వార్తలను ఆయన తోసిపుచ్చారు. "పార్టీ ఆర్గనైజేషన్ బలోపేతంపై పార్టీ ఇన్‌చార్జితో చర్చించాం. పార్టీలో విభేదాలు లేవు, అలాంటప్పుడు విభేదాలపై చర్చ ఎందుకు జరుగుతుంది?" అని ఆయన ప్రశ్నించారు. పార్టీని మరింత క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం, ప్రభుత్వ కార్యక్రమాలను సమన్వయంతో ప్రజల్లోకి చేర్చడమే లక్ష్యంగా ఇన్‌చార్జితో సమావేశాలు జరుగుతున్నాయని, అంతర్గత విభేదాలు ఉన్నాయన్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు.

విశాఖ మేయర్ ముక్కా శ్రావణిని పరామర్శించిన మంత్రి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ముత్యాలనాయుడు చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు. కార్పొరేటర్‌గా, విశాఖ జిల్లా పార్టీ బీసీ విభాగం ఉపాధ్యక్షుడిగా ముత్యాలనాయుడు పార్టీకి, ప్రజలకు అందించిన సేవలను లోకేశ్ గుర్తు చేసుకున్నారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచిస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి లోకేశ్ వెంట ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు చోడె పట్టాభిరాం, ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, పెందుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ గండి బాబ్జి, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

విజయవాడ మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన వంగవీటి రాధాకృష్ణ

(మొదటి పేజీ తరువాయి)

ఎన్డీయే కూటమి పూర్తి ఆధిపత్యం సాధించినన సంగతి తెలిసిందే. మొత్తం 86 డివిజన్లలో కూటమి ఏకంగా 76 స్థానాలను కైవసం చేసుకుంది. ఇందులో టీడీపీ 53 డివిజన్లు, జనసేన పార్టీ 19 డివిజన్లు, బీజేపీ 4 డివిజన్లలో విజయం సాధించాయి. ప్రతిపక్ష వైసీపీ 8 డివిజన్లకే పరిమితం కాగా, సీపీఎం ఒకటి, స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానంలో గెలుపొందారు. మేయర్, కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం పూర్తి కావడంతో విజయవాడ నగరంలో నూతన పాలకమండలి అధికారికంగా కొలువుదీరినట్టైంది. తదుపరి నిర్వహించే ప్రత్యేక సమావేశంలో కొత్త డిప్యూటీ మేయర్‌ను కార్పొరేటర్లు ఎన్నుకోనున్నారు.

ఏపీ కేబినెట్ సమావేశం నవంబర్ 27కి వాయిదా..

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి సంబంధించిన మార్పులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జి. సాయిప్రసాద్ సోమవారం ఒక అధికారిక కేబినెట్ నోట్ ద్వారా వెల్లడించారు. రాష్ట్రంలోని 23 పట్టణ స్థానిక సంస్థలకు (అర్బన్ లోకల్ బాడీస్) సంబంధించి నవంబర్ 26వ తేదీన పోలింగ్ జరగనుంది. ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఆ రోజున ప్రభుత్వం సాధారణ సెలవు దినంగా ప్రకటించింది. అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ఆ ప్రక్రియలో నిమగ్నమై ఉండే అవకాశం ఉండటంతో, కేబినెట్ సమావేశాన్ని ఆ మరుసటి రోజు (నవంబర్ 27న) నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మంత్రివర్గ సమావేశాన్ని హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించనున్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో అందుబాటులో ఉండే మంత్రులు నేరుగా భేటీకి హాజరుకావాల్సి ఉంటుంది. వివిధ కారణాల వల్ల వ్యక్తిగతంగా సచివాలయానికి రాలేని మంత్రులు వర్చువల్ విధానం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా సమావేశంలో పాల్గొనవచ్చని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలు కీలక ప్రభుత్వ విధానాలు, తాజా పరిణామాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

నేపాల్ ప్రధానికి మోదీ ప్రత్యేక కానుకలు

భారత్, నేపాల్ దేశాల మధ్య శతాబ్దాలుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక, నాగరికతా సంబంధాలను ప్రతిబింబించేలా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేపాల్ ప్రధానికి అరుదైన బహుమతులను అందజేశారు. భారత్‌లో అధికారిక పర్యటనలో ఉన్న నేపాల్ ప్రధాని బాలేంద్ర షాకు ప్రధాని మోదీ సోమవారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు కాశీ పవిత్ర గంగాజలం, బనారసి బ్రోకేడ్ శాలువా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీకాళహస్తి కలంకారీ సంపూర్ణ రామాయణం పెయింటింగ్‌ను కానుకలుగా బహూకరించారు. కాశీలోని పవిత్ర గంగా నది నుంచి సేకరించిన జలాన్ని కళాత్మకంగా రూపొందించిన ఇత్తడి కలశంలో ఉంచి నేపాల్ ప్రధానికి అందించారు. కాశీ విశ్వనాథుని సన్నిధి నుంచి తెచ్చిన ఈ గంగాజలం పవిత్రతకు, భక్తికి, దైవిక ఆశీస్సులకు నిదర్శనంగా నిలుస్తుంది. కాశీ విశ్వనాథునికి, ఖాట్మండులోని పశుపతినాథునికి మధ్య గల అనాది ఆధ్యాత్మిక బంధాన్ని ఈ కానుక గుర్తుచేస్తుంది. ఇరు దేశాల ప్రజల మధ్య శాంతి, శ్రేయస్సు, ఆధ్యాత్మిక ఐక్యతను పెంపొందించడానికి ఇది సంకేతమని పేర్కొన్నారు. వీటితో పాటు వారణాసి చేనేత కళాకారులు అత్యంత నైపుణ్యంతో నేసిన బనారసి బ్రోకేడ్ సిల్క్ శాలువాను ప్రధాని మోదీ బహూకరించారు. ఈ శాలువాను గుజరాత్‌కు చెందిన సంప్రదాయ సదేలీ కళాకృతితో కూడిన చెక్క పెట్టెలో ఉంచి అందజేశారు. వారణాసి, గుజరాత్ రాష్ట్రాల హస్తకళా వైభవాన్ని, తరతరాల నైపుణ్యాన్ని ఈ బహుమతులు చాటిచెబుతున్నాయి. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ శ్రీకాళహస్తి శైలిలో రూపొందించిన 'సంపూర్ణ రామాయణం' కలంకారీ పెయింటింగ్‌ను కూడా నేపాల్ ప్రధానికి ప్రధాని మోదీ అందజేశారు. వెదురు కలం, సహజసిద్ధమైన రంగులను ఉపయోగించి పత్తి వస్త్రంపై శ్రీరాముడి జననం, వనవాసం, రావణ సంహారం, అయోధ్యకు తిరుగు ప్రయాణం వంటి ప్రధాన ఘట్టాలను అద్భుతంగా చిత్రించారు. శ్రీరాముడి జన్మస్థలమైన అయోధ్యకు, సీతాదేవి జన్మస్థలమైన జనక్‌పూర్‌కు మధ్య గల పవిత్ర సంబంధాన్ని ఈ పెయింటింగ్ ప్రతిబింబిస్తుంది. ఇరు దేశాల ఉమ్మడి వారసత్వాన్ని, శాశ్వత మైత్రిని ఈ ప్రత్యేక కానుకలు మరింత బలోపేతం చేస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

జిల్లా స్థాయి ర్యాంకింగ్ చెస్ పోటీల

విజేతలకు బహుమతుల ప్రదానం.

● బహుమతులు అందచేసిన డాక్టర్ రవి కృష్ణ, రాహుల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సుబ్బయ్య. ● ఏ రంగంలోనైనా క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన విజయాలకు సోపానం: డాక్టర్ రవి కృష్ణ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో, ఎన్. ఆర్



. జి. చెస్ అకాడమీ నిర్వహణలో దేవ నగర్ లోని రాహుల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు నిర్వహించిన నంద్యాల జిల్లా స్థాయి 4 వ ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ లో విజేతలకు నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, రాహుల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ సుబ్బయ్య,నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రెటరీ రామ సుబ్బారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటన్న, యోగ శిక్షకులు పుల్లయ్య లు ట్రోఫీలు,పతకాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు,యువత ఆత్మవిశ్వాసంతో, బలమైన సంకల్పంతో, అంకితభావంతో, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణ తో నిరంతర కృషి చేయడం ద్వారా ఏ రంగంలోనైనా విజయాలు సాధించవచ్చని అన్నారు. విజేతల వివరాలు బాలుర విభాగంలో వివిధ కేటగిరీలలో మొదటి స్థానం సాధించిన క్రీడాకారులు: చార్విక్ నందన్, ధనిష్ రాయల్, ద్రువీత్, అబ్దుల్ ఆఫ్నాన్, షాహుల్ అమీన్, సోహాన్ . బాలికల విభాగంలో షన్విత,లీలా అక్షర, లక్ష్మీ గీతిక,శాలిని, తపస్య గెలుపొందారు.

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా

కలిసిన జడ్పీ వైస్ చైర్మన్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన శిరివెళ్ల జడ్పీటీసీ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిచారు. సోమవారం నంద్యాల బొమ్మల సత్రంలోని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో జడ్పీ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని కలిసి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కూడా శిరివెళ్ల జడ్పీటీసీ, నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డికి అభినందనలు తెలిపిన అనంతరం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల జిల్లా లోని అన్ని నియోజకవర్గాలలో పర్యటించి గ్రామీణ సమస్యలు తెలుసుకుని జడ్పీ నిధుల ద్వారా పరిష్కారానికి కృషి చేయాలని జడ్పీ వైస్ చైర్మన్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి హౌస్ అరెస్ట్.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. మున్సిపల్ అభ్యర్థుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నేపథ్యంలో నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డిని పోలీసులు మరోసారి హౌస్ అరెస్ట్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థుల ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా ఆయనను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. ఈ నేపథ్యంలో శిల్పా రవి రెడ్డి ఇంటి వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి, ఆయన బయటకు వెళ్లకుండా ఆంక్షలు విధించారు.

నంద్యాల 6వ వార్డు కౌన్సిలర్‌గా

పూల జరీనా ప్రమాణ స్వీకారం.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్‌గా పూల జరీనా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా 6వ వార్డు ప్రజలకు సేవ చేయడానికి, వార్డు అభివృద్ధికి కృషి చేయడానికి, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆమె పేర్కొన్నారు. కౌన్సిలర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పూల జరీనా కి పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

నంద్యాల పురపాలక సంఘ నూతన చైర్‌పర్సన్‌గా డా. పి. బాబన్

ప్రమాణ స్వీకారం.

వైస్ చైర్‌పర్సన్‌గా 11వ వార్డు సభ్యుడు ఉప్పరి సుబ్రహ్మణ్యం ఎన్నిక.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల శాసనమండలి సభ్యులు ఇసాక్ బాష దీంతో ఒక ఓటు ఆధిక్యంతో ఉప్పరి సుబ్రహ్మణ్యం



పురపాలక సంఘ నూతన పాలకవర్గం కొలువుదీరింది. సోమవారం నంద్యాల పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల పురపాలక సంఘ నూతన చైర్‌పర్సన్‌గా డా. పి. బాబన్ ప్రమాణ స్వీకారం చేయగా, అనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శివప్రసాద్ రెడ్డి నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి, హాజరయ్యారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియను ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించారు. ఈ పదవికి 11వ వార్డు సభ్యుడు ఉప్పరి సుబ్రహ్మణ్యం (టీడీపీ), 48వ వార్డు సభ్యురాలు పున్న రాజేశ్వరి (వైఎస్సార్‌సీపీ) పోటీ చేశారు. టీడీపీ అభ్యర్థి ఉప్పరి సుబ్రహ్మణ్యంను పి. వెంకట ప్రదీప్ రెడ్డి ప్రతిపాదించగా, తారక రామయ్య బలపరిచారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పున్న రాజేశ్వరిని షేక్ జాకీర్ హుస్సేన్ ప్రతిపాదించగా, ఎం. లక్ష్మీదేవి బలపరిచారు.అనంతరం నిర్వహించిన చేతులెత్తే పద్ధతిలో ఓటింగ్‌లో ఉప్పరి సుబ్రహ్మణ్యంకు 28 ఓట్లు, పున్న రాజేశ్వరికి 27 ఓట్లు లభించాయి.

నంద్యాల



డా. శ్రీ.బాబన్, మున్సిపల్ చైర్మన్



శ్రీ ఉప్పరి సుబ్రహ్మణ్యం, మున్సిపల్ వైస్ చైర్మన్


పురపాలక సంఘ వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.

నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, వార్డు సభ్యులతో పాటు మున్సిపల్ కమిషనర్ శేషన్న, సంబంధిత అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

51 వ వార్డ్ కౌన్సిలర్ తాటికొండ విజయకు అభినందనల వెల్లువ.

☛నంద్యాల మున్సిపాలిటీలోనే ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా.

☛ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తా 51 వ వార్డు కౌన్సిలర్ తాటికొండ విజయ.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని నందమూరి నగర్ 51వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికై, నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన తాటికొండ విజయకు అభినందనలు వెల్లువెత్తాయి. ఆమె కౌన్సిలర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా 51వ వార్డు నందమూరి నగర్ వాసులు మరియు 52వ వార్డు వైయస్సార్ నగర్ వాసులు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. స్థానికులు ఉత్సాహంగా ఆమెను కలిసి తమ ఆనందాన్ని పంచుకోవడంతో వార్డులో పండుగ వాతావరణం నెలకొంది.

ప్రమాణ స్వీకారం అనంతరం ఆమెను అభినందించేందుకు పెద్ద సంఖ్యలో స్థానికులు, మహిళలు, యువత తరలివచ్చారు. కౌన్సిలర్ తాటికొండ విజయకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వార్డుకు సమర్థవంతమైన నాయకత్వం లభించిందని, ఇకపై తమ వార్డ్ మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా తాటికొండ విజయ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి కౌన్సిలర్‌గా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. వార్డు అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను తన దృష్టికి తీసుకురాగానే ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

వార్డులో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రహదారులు, మురుగునీటి కాల్వలు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేయిస్తానని భరోసా ఇచ్చారు. వార్డు టీడీపీ ఇన్‌ఛార్జ్ తాటికొండ బుగ్గరాముడుమార్గదర్శకత్వంలో ముందుకు సాగుతూ, మంత్రి ఫరూక్‌తో పాటు ఫిరోజ్, ఫయాజ్‌ల సంపూర్ణ సహకారంతో వార్డులో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తానని తాటికొండ విజయ తెలిపారు. నాయకులు, ప్రజలందరి సహకారంతో 51వ వార్డును నంద్యాల మున్సిపాలిటీలోనే అత్యంత ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు.

తన ప్రమాణ స్వీకారం సందర్భంగా స్వయంగా వచ్చి శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించిన 51, 52 వార్డుల ప్రజలు, మహిళలు అందరికీ ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

కొణిదెడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కడప ఆర్జేడీ శామ్యూల్..

పాణ్యం నవంబర్ 23 పల్లె వెలుగు : మండలంలోని కొణిదెడు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం ఉదయం కడప ప్రాంతీయ విద్యాశాఖాధికారి (ఆర్జేడీ) శామ్యూల్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్ రెడ్డి, పాణ్యం మండల విద్యాశాఖాధికారి ఆర్. కోటయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో ఆర్జేడీ ముఖాముఖీ మాట్లాడి, రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రోత్సహించారు.విద్యార్థులు ప్రతిరోజూ తప్పనిసరిగా పాఠశాలకు హాజరవుతూ, ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను ఇంటి వద్ద పునశ్చరణ చేసుకోవాలని సూచించారు.ప్రతిరోజూ సాయంత్రం మూడు గంటలు, ఉదయం ఒక గంట క్రమం తప్పకుండా చదువుకు కేటాయించి, క్రమశిక్షణతో చదివి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని దిశానిర్దేశం చేశారు.అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమైన ఆయన పదో తరగతి పబ్లిక్ పరీక్షల సన్నద్ధతపై సమీక్షించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక ప్రణాళికతో బోధన చేపట్టాలని, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపుతూ ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టి.వి. సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరెడ్డి, విజయకుమార్, ప్రశాంత్, కరీం బాషా, పద్మావతి, శశికళ తదితరులు పాల్గొన్నారు.





అప్రజాస్వామ్య పద్ధతుల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ పీఠం కైవసం.

● టీడీపీ తీరుపై శిల్పా రవిరెడ్డి తీవ్ర ఆగ్రహం. ● క్యాంప్ రాజకీయాలు, ప్రలోభాలతో అధికార పార్టీ కుట్రలు. ● మాజీ ఎమ్మెల్యే విమర్శ. ● గైర్హాజరైన వైసీపీ అభ్యర్థి ఆచూకీపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారన్న ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో తెలుగుదేశం పార్టీ అప్రజాస్వామ్య పద్ధతులను అనుసరించిందని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. వార్డు కౌన్సిలర్లు, చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ప్రమాణస్వీకార కార్యక్రమం అనంతరం, స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

అధికార పార్టీ కుట్రలపై ఆరోపణలు: మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీకి స్పష్టమైన మెజారిటీ (27 స్థానాలు) ఉన్నప్పటికీ, టీడీపీ క్యాంప్ రాజకీయాలకు తెరలేపిందని శిల్పా రవిరెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి ప్రమాణస్వీకారం వరకు అధికార పార్టీ కుట్రలు పన్నిందని, తమ పార్టీకి చెందిన ఒక కౌన్సిలర్ అభ్యర్థిని సభకు రాకుండా అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. ఆ అభ్యర్థిని ఎక్కడ ఉంచారు, బెదిరించారా లేదా ప్రలోభాలకు గురిచేశారా అనే విషయంపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల ప్రక్రియపై అభ్యంతరాలు కౌన్సిల్ సమావేశంలో వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా చేతులు ఎత్తి మద్దతు తెలిపే క్రమంలో టీడీపీ కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్ సుముఖంగా లేకపోయినా, ఎంపీ శబరి స్వయంగా ఆయన చేతిని పైకి ఎత్తడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని శిల్పా రవిరెడ్డి పేర్కొన్నారు. నందికోట్కూరులో ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన ఎంపీ నంద్యాలలో ఓటు వేయడం, కొత్త జీఓల ద్వారా చైర్మన్‌కు అదనపు ఓటు హక్కు కల్పించడం వంటి చర్యలతో అర్హత లేకపోయినా టీడీపీ వైస్ చైర్మన్ పదవిని దక్కించుకుందని శిల్పా రవిరెడ్డి విమర్శించారు. ప్రలోభాలకు లొంగకుండా నిలబడిన వైసీపీ కౌన్సిలర్లను అభినందించారు.

పోలీసుల తీరు, భవిష్యత్ కార్యాచరణ తనను హౌస్ అరెస్ట్ చేయడానికి చూపిన ఉత్సాహాన్ని పోలీసులు ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రజలకు రక్షణ కల్పించడానికి చూపాలని శిల్పా రవిరెడ్డి హితవు పలికారు. ప్రస్తుత పరిణామాలకు రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తమ పార్టీలోని లోపాలను సరిదిద్దుకుని మరింత బలోపేతమై 2029 ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ మెజారిటీ ఉన్న వైసీపీని కాదని క్యాంప్ రాజకీయాలతో టీడీపీ నేతలు వైస్ చైర్మన్ పదవిని దక్కించుకోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు వంటిదని విమర్శించారు. నంద్యాల మున్సిపాలిటీలో అధికార పార్టీ అనుసరించిన తీరు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. పదవులు ఉన్నా లేకపోయినా తాము ప్రజలకు అండగా ఉంటామని, రాబోయే రెండేళ్లలో తిరిగి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పుణ్యక్షేత్రాలలో పరమేశ్వరికి పూజలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 23: శ్రద్ధలతో ఓంకార పుణ్యక్షేత్రంలోని పంచభూగ్గల కూచిపూడి నాట్య ప్రదర్శనను నిర్వహించారు.





కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా శైవ క్షేత్రాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయంలో, కడమలకాల్వ గ్రామంలోని శివనంది ఆలయం తో పాటు కృష్ణనంది ఆలయంలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తి కోనేరులో స్నానం ఆచరించారు. కార్తీక దీపాలు వెలిగించి స్వామివారికి పంచామృత అభిషేకం చేయించారు. అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించి పూజా కార్యక్రమాలలో పాల్గొని పరమేస్టి సేవలో పాల్గొని భక్తులు తరించారు. ఈ సందర్భంగా ఓంకార సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ సాయి నాత్యాంజలి కూచిపూడి క్షేత్రము నంద్యాల వారిచే కూచిపూడి నాట్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం దేవస్థానమునకు వచ్చు భక్తులకు ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఓంకార దేవస్థానం చైర్మన్ అల్లే చెన్నారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ తోపాటు ధర్మకర్తల మండలి సభ్యులు అర్చకులు పాల్గొన్నారు.

కర్నూలు నగరపాలక నూతన పాలకవర్గం కొలువుదీరింది

☛మేయర్‌గా బొల్లెద్దుల విజయ ప్రత్యూష ప్రమాణ స్వీకారం

☛డిప్యూటీ మేయర్‌గా అంబిలి కాశీ విశ్వనాథ్ (బీజేపీ) ఏకగ్రీవ ఎన్నిక

☛ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించిన కలెక్టర్ డా. ఏ. సిరి

☛హాజరై శుభాకాంక్షలు తెలిపిన మంత్రి టీ.జీ. భరత్, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి







పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరపాలక సంస్థ (కేఎంసీ) నూతన పాలకవర్గం సోమవారం అత్యంత కోలాహలంగా కొలువుదీరింది. నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్‌లో ప్రిసైడింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధ్యక్షతన 'ప్రత్యేక సమావేశం – 2026' నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన మేయర్, డిప్యూటీ మేయర్ మరియు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది.

మేయర్, కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం:
సమావేశం ప్రారంభమైన వెంటనే ప్రిసైడింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ముందుగా నూతన మేయర్‌గా ఎన్నికైన బొల్లెద్దుల విజయ ప్రత్యూష చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులందరితో వరుసగా ప్రమాణం చేయించారు.

డిప్యూటీ మేయర్‌గా కాశీ విశ్వనాథ్ ఏకగ్రీవం:
ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిసిన అనంతరం డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రక్రియను కలెక్టర్ చేపట్టారు. ఈ పదవికి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరఫున 18వ వార్డు సభ్యులు అంబిలి కాశీ విశ్వనాథ్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. ఆయన పేరును 61వ వార్డు సభ్యులు గాజుల వెంకట విజయ భాస్కర్ ప్రతిపాదించగా, 55వ వార్డు సభ్యులు కె. రవికుమార్ బలపరిచారు. ఇతర పార్టీల నుంచి ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో, అంబిలి కాశీ విశ్వనాథ్ డిప్యూటీ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కలెక్టర్ డా. ఏ. సిరి అధికారికంగా ప్రకటించారు. వెంటనే ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించి, పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.

ప్రముఖుల అభినందనలు:
ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఆహారశుద్ధి శాఖ మంత్రి టీ.జీ. భరత్, పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మేయర్ బొల్లెద్దుల విజయ ప్రత్యూష, డిప్యూటీ మేయర్ అంబిలి కాశీ విశ్వనాథ్ మరియు వార్డు సభ్యులకు వారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నగర అభివృద్ధికి నూతన పాలకవర్గం సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

ఘనముగా అక్కినేని నాగచైతన్య జన్మదిన వేడుకలు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాలలో మాత్రం ప్రముఖ సినీ హీరో అక్కినేని నాగచైతన్య



జన్మదిన వేడుకలను అభిమానులు సేవా కార్యక్రమాలతో నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. నంద్యాల జిల్లా అక్కినేని అభిమాన సంఘం అధ్యక్షుడు సుధాకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రత్యేక అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వారి సహాయకులకు భోజనం పంపిణీ చేశారు. తమ అభిమాన హీరో నాగచైతన్య పుట్టినరోజు సందర్భంగా పేదలకు, రోగులకు అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని అభిమానులు తెలిపారు. అభిమాన నటుడిపై ఉన్న ప్రేమను సేవా కార్యక్రమాల రూపంలో వ్యక్తం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్కినేని అభిమాన సంఘం అధ్యక్షుడు సుధాకర్‌తో పాటు పలువురు అభిమానులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అభిమాన హీరో జన్మదిన వేడుకలు సేవా కార్యక్రమాలతో నిర్వహించి అక్కినేని అభిమానులు మానత్వాన్ని చాటుకున్నారు.

నంద్యాల 51వ వార్డు కౌన్సిలర్‌గా తాటికొండ

విజయ ప్రమాణ స్వీకారం.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మున్సిపాలిటీ 51వ వార్డు కౌన్సిలర్‌గా పాపికొండ విజయ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా 51వ వార్డు ప్రజలకు సేవ చేయడానికి, వార్డు అభివృద్ధికి కృషి చేయడానికి, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని పాటికొండ విజయ పేర్కొన్నారు. కౌన్సిలర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన 51వ వార్డ్ కౌన్సిలర్ తాటికొండ విజయ కి పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి..

గెలుపే లక్ష్యంగా ఆశావహుల అడుగులు..

గ్రామాల్లో పండుగ వాతావరణం.. ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థుల ప్రయత్నాలు..

పాణ్యం నవంబర్ 23 పల్లె వెలుగు : మండలంలోని పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కుతుండగా, ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపిస్తోంది. సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న ఆశావహులు గెలుపే లక్ష్యంగా తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు.గ్రామాల్లో ప్రజలను కలుస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ మద్దతు కూడగట్టే పనిలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా యువత, మహిళలు, గ్రామ పెద్దల మద్దతు పొందేందుకు అభ్యర్థులు వ్యూహాలు రచిస్తున్నారు.మరోవైపు గ్రామాల్లో ఎన్నికల చర్చలు జోరందుకోవడంతో టీ దుకాణాలు, కూడళ్లు రాజకీయ చర్చలకు వేదికలుగా మారుతున్నాయి.ఎవరు బరిలో నిలుస్తారు. ఎవరికి ప్రజల మద్దతు లభిస్తుంది అనే ఆసక్తి గ్రామాల్లో నెలకొంది.మొత్తానికి పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి రోజురోజుకూ పెరుగుతుండగా, ఆశావహులు మాత్రం గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.



వ్యక్తిపై హత్యాయత్నం కేసు నమోదు

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం అబ్బిపురం గ్రామానికి చెందిన సరోజ అనే మహిళపై గొడ్డలితో దాడి చేసిన అదే గ్రామానికి చెందిన కోళ్ల కరుణయ్య (కర్ణ)పై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ ఎల్. శివాంజల్ పేర్కొన్నారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల మేరకు..సరోజ అనే మహిళతో సహజీవనం చేస్తున్న కరుణయ్య అనుమానంతో కక్ష పెంచుకొని, గతంలో పలుమార్లు చంపుతానని బెదిరించాడన్నారు. ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో సాయిబాబా గుడి సమీపాన తన కుమార్తెతో కలిసి ఇంటికి



వెళుతున్న సరోజపై కరుణయ్య గొడ్డలితో దాడి చేసి హత్య చేయడానికి ప్రయత్నించాడన్నారు. ఈ దాడిలో సరోజ తీవ్రంగా గాయపడింది. ఆమెను చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం





మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం మసీదుపురం గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కొమ్మ సుశీల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఈ విషయం తెలుసుకున్న మహానంది దేవస్థానం చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

శ్రీ చౌడేశ్వరి దేవస్థానానికి భక్తుల విరాళం



బనగానపల్లె , నవంబర్ 23, పల్లెవెలుగు మండలంలోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి ఉయ్యాలవాడ మండలం, అల్లూరు గ్రామానికి చెందిన ఆరికట్ల శివమోహన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 50,000/- రూ" చందాను ఆలయ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి ల సమక్షంలో ఆలయ అర్చకులకు సోమవారం అందచేశారు.

భక్తులతో కిక్కిరిసిన యాగంటి



బనగానపల్లె, నవంబర్ 23, పల్లెవెలుగు మండలంలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం రెండవ సోమవారం అత్యధికంగా భక్తులు తరలివచ్చి ఉమామహేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు సోమవారం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నుంచి భక్తులు అధిక



సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవస్థానానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కార్యనిర్వణాధికారి పాండురంగారెడ్డి ఆలయ చైర్మన్ బండి మౌళీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక వసతులను కల్పించారు. భక్తులు అగస్త్య పుష్కరణలో పవిత్ర స్నానాలు చేసి ఉమామహేశ్వరులకు, నందీశ్వరునికి పూజలు నిర్వహించారు. మహిళలు ధ్వజస్తంభం వద్ద కార్తిక దీపాలను వెలిగించారు. దేవస్థానానికి వచ్చిన భక్తులకు యాగంటి శ్రీ ఉమామహేశ్వర నిత్య అన్నదాన సంస్థ ,రైతు సంఘం నిత్య అన్నదాన సంస్థ, ఆర్యవైశ్య నిత్య అన్నదాన సంస్థ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు పి. శ్రీరాములు ,టి. తిరుమలయ్య, పూజారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

పాతపాడులో ప్రారంభమైన ఎన్నికల ప్రచారం

బనగానపల్లె, నవంబర్ 23, పల్లెవెలుగు మండలంలోని పాతపాడు గ్రామపంచాయతీ







వైస్సార్సీపీ మద్దతుతో పోటీ చేసిన విడుదల పద్మావతి తరఫున వైసీపీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు సోమవారం పాతపాడు గ్రామపంచాయతీ పరిధిలోని సాదుకొట్టం, మాదాసు పల్లె గ్రామాలలో బెడదల పద్మావతి తరపున నంది పైపుల బెడదల రామచంద్రారెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరిగి పద్మావతిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బెడదల పద్మావతమ్మ మాట్లాడుతూ తనను సర్పంచ్ గా గెలిపిస్తే పాతపాడు గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు పాతపాడు గ్రామపంచాయతీ ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. సర్పంచుగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన కాటసాని కుటుంబానికి ఎంతో రుణపడి ఉంటామన్నారు. వైసీపీ పాలనలో గ్రామపంచాయతీలో ఎంతో అభివృద్ధి జరిగిందని, సంక్షేమం అభివృద్ధి వైసీపీ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజాసాహెబ్ పేట అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా..

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా:సనమాల రాజు

వంకాయ గుర్తుపై ఓటు వేసి సర్పంచ్‌గా అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి

పోరుమామిళ్ల, నవంబర్ 23(పల్లె వెలుగు): వైఎస్ఆర్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రాజాసాహెబ్ పేట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సనమాల రాజు పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని తెలిపారు. తనకు ఒక అవకాశం కల్పించి వంకాయ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. సర్పంచ్‌గా విజయం సాధిస్తే గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పారిశుధ్య



నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, వీధిలైట్ల ఏర్పాటు, గ్రామంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకొని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్తానని తెలిపారు. గ్రామంలో ఏ కుటుంబానికి ఏ అవసరం వచ్చినా తన పరిధిలో సాధ్యమైనంత సహాయ సహకారాలు అందిస్తూ ప్రజాసేవకు అంకితమవుతానని హామీ ఇచ్చారు.కావున గ్రామ ప్రజలందరూ సహకరించి వంకాయ గుర్తుపై ఓటు వేసి తనకు అవకాశం కల్పించాలని సనమాల రాజు విజ్ఞప్తి చేశారు.

గ్రామాన్ని దత్తత తీసుకొని ఆదర్శగ్రామంగాతీర్చిదిద్దుత,

బుర్ర రెడ్డి పల్లెసర్పంచ్ అభ్యర్థి కాకర్ల యువరేఖ

దొర్నిపాడు నవంబర్ 23 పల్లె వెలుగు న్యూస్ బురారెడ్డిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని ఆదర్శ





గ్రామంగా తీర్చిదిద్దుతాననిసర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన కాకర్ల యువరేఖ అన్నారు, కూటమి నేతలు నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు ప్రజల సంపూర్ణ సహకారంతో ఆయన మద్దతుతో సర్పంచ్ గా గెలిచి గ్రామ రూపురేఖలు మార్చేందుకు కృషిచేస్తానన్నారు, మండలం బుర్రరెడ్డి పల్లి గ్రామ పంచాయితీ కూటమి బల పరచిన సర్పంచ్ అభ్యర్థిగా టీడీపీ నాయకుడున్యాయ వాది కాకర్లరమేష్ రమేష్ చౌదరి సతీమణి కాకర్ల యూవ రేఖ పోటీలోఉన్నారునంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు. అభిరుచి మధు. బుర్రరెడ్డి పల్లి సర్పంచి అభ్యర్థికాకర్లయువరేఖకత్తెరగుర్తు కు వోటు వేయాలని. ఓటర్లనుకోరుతూ ప్రచారం నిర్వహించారు ఈసందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు మాట్లాడుతూ కాకర్లరమేష్ చౌదరి కుటుంబం దశబ్దాలు గా టీడీపీపార్టీలో కొనసాగుతూటీడీపీ పార్టీ కీ సేవ చేశారుఅన్నారు,ఎన్నో సేవ కార్యక్రమాలునిర్వహించారన్నారు జాతీయ స్థాయిలో కేంద్ర నిధులు తెచ్చి . గ్రామాన్ని అభిరుద్ధి పదం లో తీర్చే భాద్యత తాను తీసుకుంటాను అన్నారు కాకర్ల రమేష్ చౌదరి మాట్లాడుతూగ్రామం లో మంచి నీటి సమస్య తీర్చేందుకు అమెరికాలో ని తానా అధ్యక్షుడు నిరంజన్ చౌదరి ఒప్పించి గ్రామం లో శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటుచేశానుఅన్నారు తమకు ఒక అవకాశంసర్పంచ్ గా ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానుఅని అన్నారు కత్తెరగుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్. వెంకటసుబ్బయ్య, తవుట శ్రీరాములు, మైనర్టీ నాయకులు సైదన్న హుస్సేన్ వలి, చెలుం గారి వెంకట సుబ్బయ్య, మాచర్ల నాగేశ్వర రావ్,,అమర సాని తేజ ఉచ్చు బైగారి వాహబ్ ,ఇతర నాయకులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి నాయకత్వ బాధ్యతలోకి రవీంద్రనాథ్..

బాల అకాడమీలో ఘన సత్కారం.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. విద్యారంగంలో విశేష సేవలు అందిస్తూ, విద్యాసంస్థల అభివృద్ధికి



నిరంతరం కృషి చేస్తున్న బాల అకాడమీ డైరెక్టర్ ఎంజీఎఫ్ లయన్ జి.వి. రవీంద్రనాథ్ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం పాఠశాల కుటుంబానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా బాల అకాడమీలో ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభినందన సభ నిర్వహించి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు రవీంద్రనాథ్ కి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఒక విద్యాసంస్థ అభివృద్ధికి మాత్రమే పరిమితం కాకుండా రాష్ట్రస్థాయిలో విద్యారంగానికి సేవలందించే ఉన్నత బాధ్యతను చేపట్టడం ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఏ పి పి ఎస్ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తనకు లభించిన ఈ బాధ్యత ఎంతో గౌరవప్రదమైనదని, అదే సమయంలో మరింత బాధ్యతతో పనిచేయాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోందని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యా ప్రమాణాల పెంపునకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం, ఉపాధ్యాయులకు తగిన ప్రోత్సాహం కల్పించడం, విద్యాసంస్థల మధ్య సమన్వయం పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ మరింత కర్తవ్యనిష్ఠతో పనిచేస్తానని తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. అలాగే, ఒక వ్యక్తికి లభించే పదవి కేవలం హోదా మాత్రమే కాదని, సమాజానికి మరింత సేవ చేసే అవకాశమని, బాధ్యతను నిబద్ధతతో నిర్వహించినప్పుడే ఆ పదవికి నిజమైన గౌరవం లభిస్తుందని ఆయన సందేశమిచ్చారు. రవీంద్రనాథ్ ఈ రాష్ట్రస్థాయి ఎన్నిక బాల అకాడమీ విద్యా ప్రస్థానంలో ఒక విశేష గౌరవంగా నిలిచిందని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన సాధించిన ఈ గుర్తింపు విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, ఉపాధ్యాయులకు మరింత అంకితభావంతో పనిచేయడానికి స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ఈ అభినందన సభ ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. బాల అకాడమీ కుటుంబమంతా రవీంద్రనాథ్ కి మరోసారి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన రాష్ట్రస్థాయిలో మరిన్ని ఉన్నత బాధ్యతలు చేపట్టి విద్యారంగానికి విశేష సేవలందించాలని ఆకాంక్షించారు.

రైల్వే స్టేషన్ నాగులకట్ట వద్ద కార్తీక రెండవ సోమవారం ప్రత్యేక పూజలు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని నాగులకట్ట ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసం రెండవ సోమవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ప్రభుత్వ ఉపాధ్యాయుడు బొగ్గరపు నారాయణ, ఆయన మిత్ర బృందం ఆధ్వర్యంలో ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలోని వినాయకుడు, శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్య స్వామి, పరమేశ్వరుడు, శ్రీ వెంకటేశ్వర స్వామి, సాయిబాబా, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ రాఘవేంద్ర స్వామి మరియు నవగ్రహ మండపాలకు విశేష అలంకరణలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ వేడుకలకు మూలసాగరం, నూనెపల్లి, సాయిబాబా నగర్, ఎంఎస్ నగర్ తదితర కాలనీల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం దాతల సహకారంతో భక్తులు, బాటసారులకు కలిపి సుమారు 2 వేల మందికి భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా బొగ్గరపు నారాయణ మాట్లాడుతూ.. తన తల్లిదండ్రులు ఆస్తిగా అప్పగించిన ఈ దైవ సేవ కోసం తన వేతనంలో సగభాగాన్ని వినియోగిస్తున్నానని తెలిపారు. కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ ఇక్కడి నుంచే రైల్వే సిబ్బందికి, ప్రజలకు అన్నదానం చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు దాతలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఈవీఎం గోడౌన్ భద్రతా ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా తనిఖీ.

-ఈవీఎంల భద్రత, సీసీ కెమెరాల పనితీరు, గోడౌన్ నిర్వహణపై క్షేత్రస్థాయి పరిశీలన.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని టెక్కే మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల) గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సోమవారం నెలవారీ తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోడౌన్‌లో భద్రపరిచిన ఈవీఎం యంత్రాల భద్రత, గోడౌన్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. భద్రతకు సంబంధించి చేపడుతున్న చర్యలు, పర్యవేక్షణ విధానం గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం భద్రతా రికార్డులు, తనిఖీ రిజిస్టర్లు, ఇతర నిర్వహణ పత్రాలను పరిశీలించి, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత వద్ద భద్రతా



అధికారులకు సూచించారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడటంతో పాటు, గోడౌన్ సబ్ కలెక్టర్ మనీషా, డీఆర్ఓ రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈవీఎంల భద్రత, సంరక్షణ విషయంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధుల నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. గోడౌన్ భద్రతపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ తనిఖీలో

సమాన బలం.. అనూహ్య మలుపు.

-చీటీల పోటీ తప్పించుకుని టీడీపీకి వైస్ చైర్మన్ పదవి.

-ఒక్క ఓటు తేడాతో విజయం.. వైసీపీ కౌన్సిలర్ గైర్హాజరుపై రాజకీయ చర్చలు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల



మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక ఉత్కంఠభరితంగా మారింది. తెలుగుదేశం పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల బలం చెరో 28 ఓట్లు ఉండటంతో వైస్ చైర్మన్ ఎన్నిక చీటీల ద్వారా జరగవచ్చని పట్టణ ప్రజలు, రాజకీయ విశ్లేషకులు భావించారు. అయితే చివరి నిమిషంలో చోటుచేసుకున్న అనూహ్య పరిణామం ఎన్నిక ఫలితాన్ని పూర్తిగా మార్చేసింది.


వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ కౌన్సిలర్ ఓటింగ్‌కు గైర్హాజరు కావడంతో తెలుగుదేశం పార్టీకి ఒక్క ఓటు ఆధిక్యం లభించింది. దీంతో చీటీల ద్వారా ఎంపిక జరుగుతుందన్న అంచనాలకు తెరపడగా, టీడీపీ ఒక్క ఓటు తేడాతో వైస్ చైర్మన్ పదవిని దక్కించుకుంది.

వైసీపీ కౌన్సిలర్ ఓటింగ్‌కు హాజరుకాకపోవడం ఇప్పుడు పట్టణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ కౌన్సిలర్ల సంఖ్య సమానంగా ఉన్న సమయంలో కీలకమైన ఓటు గైర్హాజరు కావడం వెనుక కారణాలేమిటన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఈ పరిణామంపై పట్టణ ప్రజలు, రాజకీయ విశ్లేషకులు పలు కోణాల్లో చర్చించుకుంటున్నారు.

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పలుమార్లు తమ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు ఐక్యంగా ఉన్నారని పేర్కొన్న నేపథ్యంలో, వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో చోటుచేసుకున్న ఈ పరిణామం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. కౌన్సిలర్ గైర్హాజరు వెనుక అసలు కారణం ఏమిటి, పార్టీలో ఏమైనా అంతర్గత పరిణామాలు చోటుచేసుకున్నాయా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.సమాన ఓట్ల బలంతో చీటీల వరకు వెళ్లాల్సిన ఎన్నిక ఒక్క కౌన్సిలర్ గైర్హాజరుతో అనూహ్య మలుపు తిరగడం నంద్యాల రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లిన మహానంది క్షేత్రం

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. కార్తీక మాసం రెండవ సోమవారం అశేష భక్త జనవాహినితో క్షేత్రం కలకలాడింది. భక్తులు తెల్లవారుజామునుంచే వేలాదిగా తరలివచ్చి ఆలయంలోని పుష్కరిణిలలో పుణ్య స్థానాలు ఆచరించి శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అభిషేక ప్రియుడైన పరమేశ్వరుడికి భక్తులు అధిక సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. కార్తీక మాసం ప్రత్యేకతను సంతరించుకున్న కేదారేశ్వర స్వామి నోములను భక్తులు అధిక సంఖ్యలో నిర్వహించుకున్నారు. క్షేత్ర పరిసరాలు భక్తులతో కళకళలాడాయి.భక్తుల రద్దీ దృష్టిలో పెట్టుకుని అధికారులు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా పర్యవేక్షణ చేపట్టారు.



నంద్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దాం -- డాక్టర్ పి.బాబన్.

నూతన మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పి.బాబన్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల



మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ పి.బాబన్ సోమవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని, నూతనంగా ఏర్పాటు చేసిన తన ఛాంబర్‌లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా నంద్యాల మున్సిపల్ కమిషనర్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికి, మున్సిపల్ అధికారులను, సిబ్బందిని పరిచయం చేశారు.

అనంతరం డాక్టర్ పి.బాబన్ మాట్లాడుతూ...

"ప్రజల ఆశీర్వాదంతో, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , గౌరవ మంత్రి నారా లోకేష్ , నంద్యాల ఎమ్మెల్యే మరియు రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డి.ఫారూఖ్ నాయకత్వం, సహాయ సహకారాలతో నంద్యాల మున్సిపాలిటీని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తాను.

మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతాయుతంగా, అంకితభావంతో నిర్వర్తించాలి. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, పట్టణాన్ని వేధిస్తున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం.

ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేసేందుకు చైర్మన్‌గా నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. అధికారుల, సిబ్బంది సమన్వయంతో నంద్యాల పట్టణ రూపురేఖలను మార్చి, పరిశుభ్రమైన, సుందరమైన, అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం.

అందరి సహకారంతో నంద్యాల మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతాను" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ -బ్రహ్మానంద చారి



బనగానపల్లె, నవంబర్ 23,పల్లెవెలుగు బేతంచర్ల పట్టణంలోని మిస్ప వృద్ధాశ్రమంలో పలుకురికి చెందిన వై దాయిదు సహకారంతో 30 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జే ఎస్ ఎస్ బ్రహ్మానందచారి తెలిపారు ఈ కార్యక్రమం ఉద్దేశించి బ్రహ్మానంద చారి మాట్లాడుతూ వృద్ధుల సేవే భగవంతుడి సేవ అని ప్రతి ఒక్కరు కూడా వృద్ధుల సేవ చేయాలని బ్రహ్మానందచారన్నారు వృద్ధాశ్రమ నిర్వాహకుడు జకరయ్య మాట్లాడుతూ మా ఆశ్రమంలో 30 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన దాయిదు గారికి కృతజ్ఞతలు తెలిపారు మా ఆశ్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా గుర్తించాలని అలాగే దాతలు కూడా సహకరించాలని జకరయ్య విజ్ఞప్తి చేశారు అనంతరం ఆశ్రమంలోని 30 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు అనంతరం వృద్ధాశ్రమ నిర్వాహకుడు జకరయ్యను శ్రీ జేకె ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె ఎస్ ఎస్ బ్రహ్మానందచారి ఘనంగా సన్మానించారు వృద్ధాశ్రమ వృద్ధులు పలుకురికి చెందిన వై దాయిదు మద్దయ్య కరెంట్ రాజు మరియు వృద్ధులు పాల్గొన్నారు అనంతరం 30 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు

మారు నీళ్ల చెలిమి దేవస్థానం లో కార్తీక రెండవ సోమవారం

ఘనంగా ఉత్సవ వేడుకలు



బనగానపల్లె, నవంబర్ 23,పల్లెవెలుగు బనగానపల్లె మండలం యాగంటి వద్ద గల మారునీళ్ల చెలిమి దేవస్థానంలో కార్తీక రెండవ సోమవారం ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆలయ ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్తీక్ రెండవ సోమవారం ఉత్సవ వేడుకలకు భక్తులు యాత్రికులు ఇతర సుదూర ప్రాంతాల నుండి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయాన్ని తోరణాలతో పూలమాలలతో అందంగా అలంకరించడం జరిగింది ఆలయ ఆవరణ పరిసరాలలో పూల మొక్కలు తో శోభాయ మానంగా ఆలయం విరాజిల్లుతోంది అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బత్తుల రామకృష్ణారెడ్డి బత్తుల రమణారెడ్డి పాల్గొన్నారు అనేకమంది భక్తులు యాత్రికులు ఆలయానికి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది

కిరాణా షాప్ యజమాని మృతి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బనగానపల్లె, నవంబర్ 23,పల్లెవెలుగు బనగానపల్లె పట్టణం ఆస్థానం వద్ద ఆర్యవైశ్యులు కిరాణం షాప్ యజమాని పి. ఎస్.రాజేంద్ర వయసు 72 సంవత్సరాలు గుండె పోటు తో మృతి చెందడం జరిగింది. మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈ కార్యక్రమం లో సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,ఆర్యవైశ్యులు పసుపల సుబ్బ సత్యనారాయణ,పి. ఎస్ సాగర్,ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు

చౌడేశ్వరి దేవి భక్తులకు దీక్ష వస్త్రాలు పంపిణీ



బనగానపల్లె, నవంబర్ 23,పల్లెవెలుగు బనగానపల్లె మండలం నందవరం లో శ్రీ చౌడేశ్వరి దేవి మాల ధరించే 40 మంది భక్తులకు దీక్ష వస్త్రాలు, మాలలను టిడిపి మండల అధ్యక్షులు పివి కుమార్ రెడ్డి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మిరెడ్డి చింతకాయల వెంగన్న, కంపమల శంకర్ రెడ్డి, గొల్ల బాల సుబ్బన్న, వడ్డే జమ్మి సుబ్బారాయుడు, చింతకాయల మణికంఠ తదితరులు పాల్గొన్నారు

నంద్యాల 44వ వార్డు కౌన్సిలర్‌గా షేక్ సుహైల్ ప్రమాణ స్వీకారం.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మున్సిపాలిటీ 44వ వార్డు కౌన్సిలర్‌గా షేక్ సుహైల్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా 44వ వార్డు ప్రజలకు సేవ చేయడానికి, వార్డు అభివృద్ధికి కృషి చేయడానికి, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని పాటికొండ విజయ పేర్కొన్నారు. కౌన్సిలర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన 44వ వార్డ్ కౌన్సిలర్ షేక్ సుహైల్ కి పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

నంద్యాల 41వ వార్డు కౌన్సిలర్‌గా వై నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మున్సిపాలిటీ 41వ వార్డు కౌన్సిలర్‌గా వై నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా 41వ వార్డు ప్రజలకు సేవ చేయడానికి, వార్డు అభివృద్ధికి కృషి చేయడానికి, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని వై నాగేశ్వరరావు పేర్కొన్నారు. కౌన్సిలర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన 41వ వార్డ్ కౌన్సిలర్ వై నాగేశ్వరరావు కి పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

నంద్యాల 4వ వార్డు కౌన్సిలర్‌గా నశ్యం మహమ్మద్ షాకీర్ ప్రమాణ స్వీకారం.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్‌గా నశ్యం మహమ్మద్ షాకీర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా 4వ వార్డు ప్రజలకు సేవ చేయడానికి, వార్డు అభివృద్ధికి కృషి చేయడానికి, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని నాలుగో వార్డులో అభివృద్ధి పరుగులు పట్టిస్తానని నశ్యం మహమ్మద్ షాకీర్ పేర్కొన్నారు.
కౌన్సిలర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన 4వ వార్డ్ కౌన్సిలర్ నశ్యం మహమ్మద్ షాకీర్ కి నాలుగవ వార్డు ప్రజలు, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

పోలింగ్ అధికారులకు శిక్షణ.



రుద్రవరం. పల్లె వెలుగు : స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో సోమవారం పోలింగ్ నిర్వహణ విధివిధానాలపై పోలింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. రుద్రవరం మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో ఈనెల 26న గురువారం జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. 20 గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాలలో 204 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయడం జరిగిందని, 492 మంది పిఓలు, ఏపీవోలు పోలింగ్ నిర్వహణలో పాల్గొంటారని ఎంపీడీవో తెలిపారు. పోలింగ్ నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో లెక్చరర్లు, ఉపాధ్యాయులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.


మోటార్ సైకిల్ పైనుంచి పడి వ్యక్తికి తీవ్రగాయాలు.

రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని ఆలమూరు గ్రామంలో మోటార్ సైకిల్ పైనుంచి కిందపడి వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు వివరాల మేరకు సోమవారం గ్రామానికి చెందిన ఓబులేసు అనే వ్యక్తి మోటార్ సైకిల్ పై ఆలమూరు గ్రామంలో వెళ్తుండగా మోటార్ సైకిల్ అదుపుతప్పి కింద పడడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. వెంటనే గ్రామస్తులు ఆలమూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారన్నారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం రుద్రవరం 108 వాహనంలో మెరుగైన చికిత్స నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

నంద్యాల మున్సిపల్ పగ్గాలు బాబన్ చేతికి.

వైస్ చైర్‌పర్సన్‌గా ఉప్పరి సుబ్రహ్మణ్యం ఒక్క ఓటుతో విజయం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పురపాలక సంఘ నూతన పాలకవర్గం కొలువుదీరింది. చైర్‌పర్సన్‌గా డా. పి. బాబన్ ప్రమాణ స్వీకారం చేయగా, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక ఉత్కంఠగా సాగింది. టీడీపీ అభ్యర్థి ఉప్పరి సుబ్రహ్మణ్యం ఒక్క ఓటు ఆధిక్యంతో విజయం సాధించి వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శివప్రసాద్ రెడ్డి నూతన చైర్‌పర్సన్, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలో టీడీపీ తరఫున 11వ వార్డు సభ్యుడు ఉప్పరి సుబ్రహ్మణ్యం, వైఎస్సార్‌సీపీ తరఫున 48వ వార్డు సభ్యురాలు పున్న రాజేశ్వరి పోటీ చేశారు. చేతులెత్తే పద్ధతిలో జరిగిన ఓటింగ్‌లో ఉప్పరి సుబ్రహ్మణ్యంకు 28 ఓట్లు, పున్న రాజేశ్వరికి 27 ఓట్లు లభించాయి. ఒక్క ఓటు ఆధిక్యంతో ఉప్పరి సుబ్రహ్మణ్యం విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, అధికారులు పాల్గొన్నారు.



బద్వేల్ నూతన మున్సిపల్

పాలకవర్గానికి మంచూరు సూర్యనారాయణ రెడ్డి శుభాకాంక్షలు

-24, 34, 33వ వార్డు కౌన్సిలర్లను కలిసి అభినందించిన నాగదాసరి అఖిల్ రవికుమార్



బద్వేల్ నవంబర్ 23 (పల్లె వెలుగు): బద్వేల్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. నూతన చైర్మన్‌గా శ్రీమతి దివ్య తేజ, వైస్ చైర్‌పర్సన్‌గా శ్రీమతి రేవూరు సుమలతతో పాటు 40 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా బద్వేల్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నూతన పాలకవర్గం సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. పట్టణంలో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులను మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించాలని సూచించారు.

కౌన్సిలర్లను కలిసి అభినందించిన నాగదాసరి అఖిల్ రవికుమార్

నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం నాగదాసరి అఖిల్ రవికుమార్ ప్రత్యేకంగా పలువురు నూతన కౌన్సిలర్లను కలిసి అభినందనలు తెలియజేశారు. 24వ వార్డు కౌన్సిలర్లు జహంగీర్ భాష, లక్ష్మీదేవి, 34వ వార్డు కౌన్సిలర్ శివ జ్యోతి, 33వ వార్డు కౌన్సిలర్ పెద్దలపల్లి చరణ్‌లను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు తమ తమ వార్డుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అఖిల్ రవికుమార్ ఆకాంక్షించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వార్డుల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కోరారు.

వేదమంత్రాలతో జలహారతి



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో జల హారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. సోమవారం రాత్రి వేద పండితులు వేదమంత్రాలతో ఈవో



శ్రీనివాసరెడ్డి చే గంగాదేవికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు గంగాదేవికి ప్రత్యేక హారతులు ఇచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ



హారతులను తిలకించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

టీడీపీ సర్పంచ్ అభ్యర్థుల విజయానికి ఉమాపతి నాయుడు ప్రచారం.

-ఆదోని మండలంలో గనేకల్, జ.వాసల్లి గ్రామాల్లో విస్తృత ఎన్నికల ప్రచారం.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండలంలోని గనేకల్, జి.వాసల్లి గ్రామంలో టీడీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా టీడీపీ సీనియర్ నాయకులు కొంకా ఉమాపతి నాయుడు సోమవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
గనేకల్ గ్రామంలో టీడీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జె.సి. బంగారయ్యకు, జి.వాసల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కె. మీనాక్షికి మద్దతుగా ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. గ్రామ ప్రజలను కలుసుకుని అభ్యర్థుల విజయానికి తమ ఓటు వేసి అండగా నిలవాలని కోరారు.
ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ టీడీపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.





ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంగస్వామి నాయుడు, గోపాల్ రెడ్డి, జిందేశంకర్, రంగన్న, కృష్ణారెడ్డి, గనేకల్ విరుపాక్షి, తాయప్ప, రంగస్వామి, పరమేష్, హనుమంత్ రెడ్డి, బంగారయ్య, విశ్వనాథ్ రెడ్డి, రాఘవేంద్ర, గంగన్న, దేవా, మహాదేవ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

-- జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 23, పల్లె వెలుగు



ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని చాగలమర్రిలో పంచాయతీ ఎన్నికల ప్రచార సమయంలో చోటుచేసుకున్న ఉద్రిక్త సంఘటనపై జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ సోమవారం స్వయంగా చాగలమర్రికి చేరుకుని, ఘర్షణకు దారితీసిన పరిస్థితులపై విచారణ చేపట్టారు. ఈ ఘటనలో ఘర్షణలకు పాల్పడిన ఇరు వర్గాలపై కేసులు నమోదు చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపడుతోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందన్నారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా ఘర్షణలకు పాల్పడినా, ప్రజల భద్రతకు కానీ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. కావున జిల్లాలోని ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు ఎన్నికల సమయంలో సంయమనం పాటిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా వ్యవహరించా లన్నారు. అలాగే పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ చిన్నికృష్ణ, ఆళ్లగడ్డ డిఎస్పి రవికుమార్, చాగలమర్రి ఎస్సై నాగేంద్ర పాల్గొన్నారు.

పురపాలక చైర్మన్‌గా డాక్టర్ ఆవుల గోవిందరాజులు

భారీ జనసందోహం నడుమ ఆత్మకూరు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

ఆత్మకూరు, నవంబర్ 23 పురపాలక సంఘం చైర్మన్‌గా డాక్టర్ ఆవుల గోవిందరాజులు, కౌన్సిలర్లు సోమవారం భారీ జనసందోహం నడుమ ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి హాజరయ్యారు. ముందుగా నంద్యాల టర్నింగ్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ఎన్డీయే శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. వైస్ చైర్మన్‌గా 29వ వార్డు కౌన్సిలర్ రాజమత్ గారి ఖాజా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధే ఎన్డీయే ప్రధాన ధ్యేయమని, పట్టణాభివృద్ధికి పాలకవర్గం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. రెండేళ్లలో ఇంటింటికీ త్రాగునీరు అందిస్తామని, ఇప్పటికే కోట్లాది రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించామని, పచ్చదనం, పార్కులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కౌన్సిలర్లుగా వంగాల విజయభాస్కర్ రెడ్డి, చిట్యాల భారతి, తపాల్ అశ్రఫ్ అలీ, జి.సమీమున్ బి, ఏ.సరోజమ్మ, మోమిన్ జకియా, మిద్దె కౌసర్ భాను, మద్దుబాయి సమీవున్నిసా, బాలంబైగారి అన్వర్ భాష, సయ్యద్ ఉమర్, ఎస్.నూర్ అహ్మద్, షేక్ రసూల్ బి, ఎస్.జరీనా బేగం, ఆర్.మహమ్మద్ హుస్సేన్, కే.చిన్న నరసింహులు, పఠాన్ జరీనా, కె.విజయ చౌదరి, షేక్ ఖాదిరున్, ఆకుతోట రణధీర్, సత్తిపాటి మాధవి, ఎం.తులసి, బోయ లక్ష్మమ్మ, మరుబోతుల విజయకుమార్, ఎం.హుస్సేన్, అప్పిబైగారి రామజ్ బాషా, మొల్ల అయేషా, కమతం శ్వేత ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే, చైర్మన్‌లను నాయకులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.బేబీ, సింగిల్ విండో చైర్మన్ ఏ.షహాబుద్దీన్, టీడీపీ నాయకులు వై.యుగంధర్ రెడ్డి, అబ్దుల్లాపురం భాష, వేణుగోపాల్, శివప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



పోలవరం జిల్లా పల్లె పోరులో రెబల్స్ గుబులు..!!

ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు రెబల్స్ బెడద..

గెలుపోటములపై రెబల్స్ ప్రభావం

పోలవరం, నవంబర్ 23 రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లలో తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల మద్దతుదారులకు రెబల్స్ బెడద తీవ్రంగా ఉంది. రంపచోడవరం, రాజవొమ్మంగి, అడ్డతీగల, గంగవరం, దేవీపట్నం మండలాల్లోని 91 పంచాయతీలకు గురువారం పోలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. 506 మంది సర్పంచి, 2010 మంది వార్డు స్థానాలకు ప్రచారం హోరెత్తిస్తున్నారు. రంపచోడవరంలో తెదేపా అభ్యర్థి శీతంశెట్టి దుర్గపై వై. నిరంజనీదేవి, ముసురుమిల్లిలో కారం వెంకటలక్ష్మిపై కొండపల్లి వెంకటలక్ష్మి, బోలగొండలో చిలకల కాంతమ్మపై సుంద్రు రుక్మిణి, బి. వెలమలకోటలో సున్నం బాలుదొరపై మాజీ సర్పంచి వంతల అచ్చియమ్మ రెబల్స్‌గా పోటీ చేస్తున్నారు. రాజవొమ్మంగి మండలం అమీనాబాదులో బచ్చెల సోమాలమ్మపై వేమా చిన్నారావు, చికిలింతలో కొచ్చా సింహాద్రిపై కాకర శాంతకుమారి, వాతంగిలో కోసూరి వెంకట శ్రీనివాసరావుపై మామిడి జోగిరాజు బరిలో నిలిచారు. దేవీపట్నం మండలం ఇందుకూరుపేటలో తెదేపా మద్దతుదారు పేరుగాని రామాయమ్మపై జనసేన నుంచి కారం భారతి, పూడిపల్లిలో వలల శివజ్యోతిపై తెదేపా మద్దతుదారులు సోదె అరుణ, మునుపాటి శ్రీదేవి పోటీపడుతున్నారు. అడ్డతీగల కేంద్రంలో వెంకటలక్ష్మిపై పుడిగి ఆదిలక్ష్మి, దాకోడులో విడికెల విజయభారతిపై వంతల సత్యనారాయణ, డి. భీమవరంలో బచ్చెల అక్కమ్మపై కోట్ల రత్నకుమారి, చెక్కా లోవకుమారి, సోమన్నపాలెంలో వంతల దీపికా భారతిపై గుంజిగెడ్డ లక్ష్మి బరిలో ఉన్నారు. గంగవరంలో భాజపా మద్దతుదారు కుంజం సత్యనారాయణమ్మపై మాజీ సర్పంచి కలుముల పోతురాజు పోటీ చేస్తుండటంతో ఓట్ల చీలుతాయనే ఆందోళన వ్యక్తమవుతోంది

58వ వార్డులో జవ్వాది విజయలక్ష్మికి దూడల

శ్రీనివాస్ దంపతుల సంపూర్ణ మద్దతు

కూటమి ధర్మానికి కట్టుబడి నామినేషన్ ఉపసంహరించుకున్న లావణ్య

రాజమహేంద్రవరం, నవంబర్ 23 నగరపాలక సంస్థ 58వ వార్డు ఎన్నికల్లో కూటమి ధర్మానికి కట్టుబడి జనసేన నాయకుడు దూడల శ్రీనివాస్, ఆయన సతీమణి లావణ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. మహిళా రిజర్వేషన్ నేపథ్యంలో నామినేషన్ దాఖలు చేసినప్పటికీ, కూటమి సీట్ల సర్దుబాటులో భాగంగా ఈ వార్డు తెలుగుదేశం పార్టీకి కేటాయించడంతో నామినేషన్ ఉపసంహరించుకుని కూటమి అభ్యర్థి జవ్వాది విజయలక్ష్మికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సోమవారం తమ నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దూడల శ్రీనివాస్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం సిటీ జనసేన ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సూచనల మేరకు పోటీ నుంచి తప్పుకున్నట్లు తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా కూటమి ఐక్యత కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. లావణ్య మాట్లాడుతూ 58వ వార్డు అభ్యర్థి జవ్వాది విజయలక్ష్మి అనుభవాన్ని గౌరవిస్తూ ఆమె గెలుపునకు సంపూర్ణ సహకారం అందిస్తామని, ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. జనసేన నాయకుడు ముసిని నాగు మాట్లాడుతూ దూడల శ్రీనివాస్ నాయకత్వంలో పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించామని, పొత్తు ధర్మం ప్రకారం టీడీపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సత్యనారాయణ, సాయికృష్ణ, జవ్వాది సాయి స్వరూప్, ప్రసాద్, కుమార్, బాపిరాజు, ఆచారి, ఊబలంక లావణ్య, అరుణ, గంగ, కుమారి తదితరులు పాల్గొన్నారు



58వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి నిమిషకవి లక్ష్మీ శారద ముమ్మర ఇంటింటి ప్రచారం

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బరిలో నిలిచాను.. కప్పు సాసరు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించండి

రాజమండ్రి, నవంబర్ 23 58వ డివిజన్లోని ప్రజా ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఓటర్లను



సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని స్వతంత్ర అభ్యర్థి నిమిషకవి లక్ష్మీ శారద స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆమె డివిజన్లో ఇంటింటి ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిమిషకవి లక్ష్మీ శారద మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తనకు ముందుగా టికెట్ ప్రకటించి ఆ తర్వాత వెనక్కి తీసుకోవడం తనను ఎంతగానో కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామంతోనే ప్రజాసేవ కోసం స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచానని తెలిపారు. నిమిషకవి వెంకటేష్ మాట్లాడుతూ తమకు కార్పొరేటర్ సీటు ఇస్తామని నమ్మబలికి చివరికి ఇవ్వకుండా వంచించడం వల్లే మహిళా రిజర్వేషన్ నేపథ్యంలో తన సతీమణి లక్ష్మీ శారదను ఎన్నికల బరిలోకి దించినట్లు పేర్కొన్నారు. డివిజన్లోని సమస్యలపై తమకు పూర్తి పట్టు ఉందని, అధికారుల ద్వారా వాటిని పరిష్కరించగల సమర్థత తమకు ఉందన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నిమిషకవి లక్ష్మీ శారదను బ్యాలెట్ నెంబర్ 4, కప్పు సాసరు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఇసుకపల్లి శ్రీనివాస్, ఇసుకపల్లి సుబ్రహ్మణ్యం, అభిమానులు, సంఘీయులు తదితరులు పాల్గొన్నారు

వైభవంగా శ్రీ ఉమామహేశ్వరుల పల్లకిసేవ





బనగానపల్లె, నవంబర్ 23, పల్లెవెలుగు మండలం లోని యాగంటి, శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి దేవస్థానం నందు నేడు సోమవారం సందర్భముగా స్వామిఅమ్మవార్ల పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. శాస్త్రోక్తముగా పల్లకివద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయము నందు ఊరేగింపు నిర్వహించి, తీర్థప్రసాదములు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమము నందు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.పాండురంగా రెడ్డి, ఆలయ చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి, సభ్యులు శ్రీరాములు,భరతుడు, మహేష్ రెడ్డి, భక్తులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

జిల్లా పరిషత్ చైర్మన్ ను అభినందించిన ముస్లిం మైనార్టీ నాయకులు



బనగానపల్లె, నవంబర్ 23, పల్లెవెలుగు నూతనంగా జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎన్నికైన షేక్ బుర్హానుద్దిన్ ను ముస్లిం మైనార్టీ నాయకులు సన్మానించి అభినందించారు .సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ చైర్మన్ నివాసంలో షేక్ బుర్హానుద్దిన్ నివాసంలో ముస్లిం మైనార్టీ నాయకులు చైర్మన్ ను కలిసి పూలమాలలు వేసి సన్మానించారు.

మున్సిపాలిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం,,

ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి .....,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 23 ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో నిర్వహించిన





నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ మాచాని సునీత పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన 44 మంది వార్డు కౌన్సిలర్లు ఒకేసారి ప్రమాణ స్వీకారం చేశారు. తదుపరి మున్సిపాలిటీ నూతన వైస్ చైర్మన్‌గా తురేగల్ నజీర్ హమ్మద్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన చైర్‌పర్సన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఎమ్మిగనూరు పట్టణ అభివృద్ధి,మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం,తాగునీరు,ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించడమే లక్ష్యంగా నూతన పాలకవర్గం సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,ప్రతి వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ ఆఫీసర్, ప్రొసీడింగ్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీ కార చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థి శ్రీలత.,,,,







ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 23 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎమ్మిగనూరు పట్టణంలో 4.వార్డు కౌన్సిలర్ అభ్యర్థి శ్రీలత పదవి ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం శ్రీలత మాట్లాడుతూ 4.వార్డ్ ప్రజలకు నాకు ఓటు వేసి 281 మెజార్టీతో గెలిపించినందుకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని విలేకరులు సమావేశంలో తెలిపారు ఈ కార్యక్రమంలో మహేష్ కుమార్, జైపాల్ (జోష్) టైటాన్స్, అఖిల్, అనిల్ ,వార్డు ప్రజలు సన్మానించారు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com